క్లుప్తంగా

గర్భిణీలకు సకాలంలో పరీక్షలు అవసరం



ముప్పాళ్ళ: ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ లో భాగంగా గర్భిణీలు ప్రతి నెలా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా మలేరియా అధికారి రవీంద్ర రత్నాకర్ తెలిపారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రదానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ ద్వారా గర్భిణీలకు అందిస్తున్న వైద్య సేవలను గురువారం పరిశీలించారు. ప్రతి నెల 9,10 తేదీల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు రక్తపరీక్షలు, స్కానింగ్ పరీక్షలతో అవసరమైన అన్ని రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. పీహెచ్‌సీ వైద్యులు పీ.రమాదేవి, సూపర్‌వైజర్లు పీటర్‌డేమియన్, జోస్పిన్‌రాణి, ఏఎన్‌ఎమ్‌లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన హోం ఓటింగ్

ముప్పాళ్ళ: మండలంలో ప్రశాంతంగా హోం ఓటింగ్ ప్రక్రియ పూర్తయినట్లు తహసీల్దార్ సింగారావు గురువారం తెలిపారు. మొత్తం 68 మంది ఓటర్లు ఉండగా వారిలో 65 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారన్నారు. మిగిలిన ముగ్గురిలో ఇరువురు మృతి చెందగా, ఒకరు ఆసుపత్రిలో ఉన్నట్లు ఆయన తెలిపారు. సెక్టోరల్ ఆఫీసర్లుగా జయరామిరెడ్డి, రూపవతిలు వ్యవహరించారు. ఆయా గ్రామాల బీఎల్ఓలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సత్తెనపల్లి: నియోజకవర్గంలో హోమ్ ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. గురువారం 85 ఏళ్ల పైబడిన వారు 11 మంది, దివ్యాంగులు 22 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తంగా 263 మందికి గాను 255 మంది ఓటువేసారని సత్తెనపల్లి ఆర్డీవో, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వి మురళీకృష్ణ తెలిపారు. హోమ్ ఓటింగ్, పోస్టర్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ పరిసమాప్తమైందని ఆయన చెప్పారు.

నిఘా నీడలో పోలింగ్ కేంద్రాలు

కేంద్రాల వద్ద గుమ్మికూడితే చర్యలు టూటౌన్ సీఐ భాస్కర్




నరసరావుపేట టౌన్: పోలింగ్ కేంద్రాల వద్ద నిఘా నేత్రాలు ఏర్పాటు చేయనున్నట్లు టూటౌన్ సీఐ ఎ. భాస్కర్ గురువారం తెలిపారు. అన్ని పోలింగ్ సెంటర్‌లలో లోపల భాగంతోపాటు పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామన్నారు. పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో గుమ్మికూడితే చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికలు నిర్వహించే రోజు 144 సెక్షన్ అమల్లో ఉంటుంది కాబట్టి ఓటర్లు ఒక్కొక్కరిగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకొని వెళ్లాలన్నారు. ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు స్టేషన్‌లోని మోనటరింగ్ రూమ్‌కు అనుసంధానం అయి ఉంటాయన్నారు. వాటిని సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ఎక్కడైనా జనం నలుగురికి మించి గుమికూడి ఉంటే అధికారులను అప్రమత్తం చేస్తారన్నారు. ఎన్నికల బందోబస్తుకు ప్రత్యేకంగా కేంద్ర బలగాలు విధులు నిర్వహించేందుకు అధిక సంఖ్యలో వచ్చారన్నారు. ఎటువంటి అపోహలకు వెళ్లకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని గేదె మృతి

వినుకొండ(నూజెండ్ల): గుర్తు తెలియని వాహనం ఢీకొని గేదె మృతిచెందిన సంఘటన వినుకొండ రూరల్ మండలం చీకటీగలపాలెం వద్ద జాతీయరహదారిపై గురువారం జరిగింది. నూజెండ్ల మండలం టి.అన్నవరం గ్రామానికి చెందిన బాలకోటయ్యకు చెందిన గేదె రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టి అక్కడికక్కడే మృతిచెందింది. గేదె విలువ రూ.80 వేలు ఉంటుందని బాధితుడు తెలిపాడు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి



మృతుడు కారసాని వెంకట్ (ఫైల్)

యడ్లపాడు: రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు కాగా.. ఒకరు మృతి చెందిన సంఘటన గురువారం మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరులోని కొరిటెపాడుకు చెందిన మెడికల్ షాపు యజమాని కారసాని వెంకట్, మరోవ్యక్తి రాజేష్‌తో కలిసి స్కూటీపై ప్రయాణిస్తుండగా సంగం గోపాలపురం- చెంఘీఖాన్‌పేట గ్రామాల మధ్య ఉన్న జగనన్న కాలనీ సమీపంలోని మలుపు వద్ద స్కూటీ అదుపుతప్పింది. దీంతో సమీపాన ఉన్న పొలం ఫెన్సింగ్‌కు ఏర్పా టు చేసిన రాతి స్తంభానికి ఢీకొంది. ఈ ప్రమాదంలో కారసాల వెంకట్ తలకు తీవ్రంగా, రాజేష్‌కు స్వల్ప గాయాలయ్యాయి. గాయాలైన వారిని చికిత్స నిమిత్తం గుంటూరుకు తరలించారు. చికిత్స పొందుతూ వెంకట్ (30) మృతి చెందినట్లు యడ్లపాడు ఎస్ఐ జె శామ్యూల్ రాజీవ్‌కుమార్ తెలిపారు.

నియోజకవర్గానికి నవోదయమే నా లక్ష్యం

- పెదకూరపాడులో బిఫోర్ నంబూరు.. ఆఫ్టర్ నంబూరు అనేలా ముద్ర వేసుకున్నా
- సంక్షేమం, అభివృద్ధి ఇవే మా ఆయుధాలు
- నవతర్నాలతో ప్రతి గడపలో మార్పు తెచ్చాం
- చిరకాల వాంఛలైన వంతెనలు , రహదార్లు నిర్మిస్తున్నాం.
- సాక్షితో పెదకూరపాడు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి , ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



సాక్షి ఇంటర్వ్యూ

పెదకూరపాడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి నవరత్నాలు కీలకమైతే ...పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావుకు నియోజకవర్గానికి నవోదయం ముందున్న కర్తవ్యం. నవోదయం పేరుతో రానున్న ఐదేళ్లలో వ్యవసాయాధారిత, గ్రామీణ వాతావరణంతో కూడిన నియోజకవర్గానికి ఆధునిక హంగును జోడించేందుకు కృత నిశ్చయంతో ఉన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి తొమ్మిది సూత్రాలతో అడుగులు ముందుకేస్తున్నారు. పట్టణ నాగరికతను జోడించడమే లక్ష్యంగా తొమ్మిది ప్రణాళికలతో అడుగులు ముందుకేస్తున్నారు. మరో మూడు రోజుల్లో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇప్పట్నుంచే తన ప్రణాళికలో పొందుపరిచిన తొమ్మిది అంశాలకు పదును పెడుతున్న పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావుతో సాక్షి ప్రత్యేక ఇంటర్వ్యూ పాఠకుల కోసం. సీఎం జగన్ స్ఫూర్తిగా పెదకూరపాడు నియోజకవర్గంలో సంక్షేమం ద్వారారూ. 1796కోట్లు, అభివృద్ధిన్కోసం రూ.673 కోట్లు వెచ్చించామని వివరించారు. నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కృష్ణానదిపై ఓ వంతెన, పెద్ద మద్దూరు వద్ద మరో వంతెన నిర్మిస్తున్నామని చెప్పారు. గత ఎన్నికల ముందు ఇచ్చి మాట ప్రకారం అమరావతి - బెల్లంకొండ రెండు వరసల రోడ్డును ---- నిధులతో నిర్మించి మళ్లీ ఓటు అడిగేందుకు ప్రజల ముందుకు వెళ్తున్నా.

ప్రశ్న : గత ఎన్నికల్లో మీరిచ్చిన వాగ్దానాలేంటి? వాటిని ఏమేర నెరవేర్చారు?

ఎమ్మెల్యే శంకరరావు : బెల్లకొండ- అమరావతి రహదారిని రెండులేన్ల రహదారి చేస్తానని చెప్పా. అందుకు రూ148.95 కొట్లతో రోడ్డు వేస్తున్నాం. ప్రస్తుతం 80శాతం పనులు పూర్తయ్యాయి. అమరావతి -తుళ్లూరు రోడ్డు , మద్దూరు వంతెనలను రూ.44.18 కొట్లతో నిర్మిస్తున్నాం. మాదిపాడు వద్ద కృష్ణా నదిపై రూ.60.50కొట్లతో బ్రిడ్జి పనులు ప్రారంభించాం. రూ.81.24 కొట్లతో ప్రతి ఇంటికి జలజీవన్‌మిషన్ ద్వారా తాగు నీరు అందిస్తున్నాం .ఆ పనులూ పూర్తి కావాల్సి ఉంది. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు ఇలా చెప్పుకుంటే పోతే జాబితా చాంతాడంతవుతుంది. వీటన్నింటినీ సాకారం చేశా.

ప్రశ్న: అన్ని వర్గాలకు నవరత్నాలు అందాయని బావిస్తున్నారా..?

ఎమ్మెల్యే : కచ్చితంగా 95శాతం మందికి అందాయని భావిస్తా. దరఖాస్తు పెట్టుకుంటే చాలు. అర్హులా ? కాదా? అని సచివాలయ సిబ్బంది నిర్ధారించి గరిష్ఠంగా వారం రోజుల్లోనే పథకాలను చేరుస్తున్నారు. కుల, మత, పార్టీలకు అతీతంగా ప్రతి ఇంటికి నవరత్నాలు అందించాం. ఐదేళ్లలో నియోజకవర్గ వ్యాప్తంగా రూ.1796 కొట్లను సంక్షేమ పథకాల రూపంలో అందించాం. 9720 మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చాం. పేద వర్గాల ప్రజలకు సంక్షేమం అంటే ఏమిటో నిరూపించాం.

ప్రశ్న : ప్రజలకు అందుబాటులో ఉన్నారా...?

ఎమ్మెల్యే: నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉన్నాను. వారి కష్ట, నష్టాల్లో వెన్నంటే ఉన్నా. నేను, నా కుటుంబ సభ్యులు నియోజకవర్గంలోని ప్రతి గడపకు వెళ్లి వారికి అందుతున్న సేవలను నిరంతరం పర్యవేక్షించాం. అలా వారి కుటుంబాల్లో మేమూ సభ్యులమైపోయాం. అందరితో మమేకమయ్యాం.

ప్రశ్న : నియోజకవర్గ రైతులతో మీకున్న అనుబంధం? వారికి మీరిచ్చే భరోసా వివరిస్తారా?

ఎమ్మెల్యే : పెదకూరపాడు నియోజకవర్గం పూర్తిగా వ్యవసాయాధారిత ప్రాంతం. ఇక్కడ వాణిజ్య, ఆహార పంటలదే సింహభాగం. వారికోసం క్రోసూరు మార్కెట్ యార్డులో సీసీఐ ఏర్పాటు చేసి మద్దతు ధరలకు పత్తి కొనుగోలు జరిగేలా చొరవ చూపా. మూలనపడ్డ ఎత్తిపోతల పథకాలకు జీవం పోశాం. అమరావతి మేజర్‌ను మరమ్మతులు చేసి శివారు భూములకు సాగునీరు అందించే ప్రయత్నం చేశాం.

ప్రశ్న : మళ్లీ అధికారం లోకి వస్తే నియోజక వర్గ అభివృద్ధికి మీ ప్రణాళిక ఏంటీ...?



ఇదే నా విజన్

ఎమ్మెల్యే: రాబోయే ఐదేళ్లలో (2024-2029) పెదకూరపాడు నియోజకవర్గ ప్రజలకు ఏం చేయాలనే ప్రణాళికతో సిద్ధంగా ఉన్నాను. నియోజకవర్గానికి నవోదయం పేరుతో ఓ జాబితాతో సిద్ధంగా ఉన్నా. వాటిలో ప్రదానమైనవి ఇవీ..

- పులిచింతల వెనుక జలాలను ఎత్తిపోతల ద్వారా నాగిరెడ్డిపాలెం చెరువు నింపి అక్కడ నుంచి ఎన్ఎస్‌పి కాలువల ద్వారా బెల్లంకొండ, క్రోసూరు, అచ్చంపేట మండలాలకు సాగునీరు అందించే ప్రణాళికతో సిద్ధంగా ఉన్నా.
- నియోజకవర్గంలో అనువైన చోట ఒక వ్యవసాయ, ఎలక్ట్రానిక్స్ ఆధారిత పరిశ్రమల్ని నెలకొల్పి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే నా లక్ష్యం.
- అమరావతి అమరేశ్వర స్వామి దేవాలయాన్ని ఆదర్శ దేవాలయంగా అభివృద్ధి చేసి రాష్ట్రం లోని మొదటి 5 పుణ్య క్షేత్రాల జాబితాలో చేర్చేందుకు శాయశక్తులా కృషి చేస్తా.
- పెదకూరపాడు, తాళ్లచెరువు, పారుపల్లి, మండెపూడి గ్రామాల్లో రైతుల సాగునీరు కష్టాలు తీర్చేందుకు అవసరమైన చోట ఎత్తిపోతల పథకాలు తీసుకోచ్చి పైలెట్ ప్రాజెక్టుగా పూర్తి చేస్తా.
- పెదకూరపాడు, అమరావతి, అచ్చంపేట, క్రోసూరు, బెల్లంకొండ మండల కేంద్రాల్లో రైతు బజార్‌లు ఏర్పాటు చేస్తా.
- అమరావతి, ధరణికోటలను కలిపి పురపాలక సంఘం చేస్తా.
- నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ , మైనార్టీ కాలనిల్లో సీసీరోడ్లు, సైడ్ డ్రైన్స్ నిర్మిస్తా.
- రైతులకు, రైతు కూలీలకు ఉపయోగపడేలా అన్ని గ్రామాల్లోని డొంక రోడ్లను గ్రావెల్, తారు రోడ్లుగా మార్చేందుకు ప్రయత్నిస్తా
- అమరావతి లో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తా.

మంచి పాలనకే ఓటెయ్యండి

- మంత్రి సతీమణి అంబటి విజయలక్ష్మి
- పట్టణంలోని 31 వ వార్డులో ఎన్నికల ప్రచారం



31వ వార్డులో ఇంటింటికీ కరపత్రాలు అందిస్తున్న మంత్రి సతీమణి

సత్తెనపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తోనే రాష్ట్ర ప్రజానీకానికి మరింత మేలు జరుగుతుందని, రానున్న ఎన్నికల్లో ఆయన్నే మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని మంత్రి సతీమణి అంబటి విజయలక్ష్మి పిలుపునిచ్చారు. సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెండెం బాబురావు ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని 31 వ వార్డులో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో ప్రభుత్వం చేసిన మంచిని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే ఓటేసి మంత్రి అంబటి రాంబాబు, ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ కు విజయమందించాలని అభ్యర్థించారు. ప్రచారంలో డాక్టర్ నిజాంపట్నం అమరేంద్ర, కోడిరెక్క దేవదాస్, జూపల్లి పాల్, చేపూరి మధు, కొరబండి చిట్టిబాబు, కాటుమాల డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

ఆవేశాలకు పోయి అనర్థాలు కొని తెచ్చుకోవద్దు

పల్నాడు జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్



చేజర్ల గ్రామస్తులతో మాట్లాడుతున్న పల్నాడు జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్

నకరికల్లు: ఒకే ఊరిలో ఉంటూ తెల్లవారితే ఒకరినొకరు పలకరించుకునే ధోరణి కొనసాగాలని, కలహాలకు దూరంగా ఉండాలంటూ జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ హితవు పలికారు. ఆవేశాలకు పోయి అనర్థాలు కొని తెచ్చుకోవద్దని ప్రశాంత ంగా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని ప్రజలను కోరారు. చేజర్ల, కుంకలగుంట గ్రామాల్లోని పోలింగ్‌కేంద్రాలను గురువారం ఎస్పీ తనిఖీ చేశారు. పోలింగ్‌కేంద్రాల వద్ద వసతులు, భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. అనంతరం గ్రామస్థులతో మాట్లాడుతూ ఓటుహక్కును వినియోగించుకున్న వెంటనే ఇళ్లకు వెళ్లాలన్నారు. ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసినా, చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడినా కఠినచర్యలు తప్పవన్నారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఎవరైనా చేస్తే సంయమనం పాటించి వారి గురించి పోలీసులకు సమాచారం ఇస్తే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల్లో చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కుటుంబాలు చిన్నాభిన్నమవుతాయన్నారు. మనతోపాటు తోటి వారూ స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకునేలా సహకరించే వాతావరణం కల్పించాలని కోరారు. ఎస్పీ వెంట ఎస్ఐ పి.రాంబాబు, సిబ్బంది ఉన్నారు.

ఖాళీ అవుతోన్న టీడీపీ

- అచ్చంపేటనుంచి 80 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్ సీపీ గూటికి
- కండువాలు కప్పి ఆహ్వానం పలికిన ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



అచ్చంపేటలో వైఎస్సార్ సీపీలో చేరిన 80 కుటుంబాలతో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు.

అచ్చంపేట: మండలంలో తెలుగుదేశం పార్టీకి రోజు రోజుకూ గడ్డు పరిస్థితి దాపురిస్తోంది. ఆ పార్టీకి ప్రధానమైనవారంతా కుటుంబాలుగా తరలివచ్చి గుడ్ బై చెప్పి వైఎస్సార్ సీపీ గూటికి చేరుతున్నారు. ఇందులో భాగంగా అచ్చంపేటకు చెందిన 80కుటుంబాల నుంచి 150 మంది టీడీపీ కార్యకర్తలు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. మరో 30 ముస్లిమ్ కుటుంబాలు కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్, నంబూరు శంకరరావుల సమక్షంలో పార్టీలో చేరారు. వేల్పూరులో టీడీపీ ప్రలోభాలకు లొంగి వైఎస్సార్ సీపీ నుంచి ఆ పార్టీలో చేరిన వారంతా తిరిగి ఎమ్మెల్యే నంబూరు చేరారు.ఇదే గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన 10మంది టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరారు. చిగురుపాడుకు చెందిన జనసేన నాయకుడు ఆర్ ఎంపీ వైద్యుడు దాసరి శ్రీనిఆసరావు వైఎస్సార్ సీపీ గూటికి చేరారు.

ఈ సారీ 2019 ఫలితాలే

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సతీమణి వసంతకుమారి



వైఎస్సార్ సీపీ మహిళా కార్యకర్తలతో నంబూరు వసంతకుమారి.

అచ్చంపేట: 2024లోనూ 2019 నాటి ఎన్నికల ఫలితాలే పునరావృతం కానున్నాయని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సతీమణి వసంతకుమారి స్పష్టం చేశారు. పెదపాలెం, మిట్టపాలెం గ్రామాల్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. గ్రామస్తులు వైఎస్సార్ సీపీ జెండాలు చేతబట్టి ఘన స్వాగతం పలికారు. మహిళలు ఎదురొచ్చి హారతులిచ్చారు. గ్రామస్తుల ఆప్యాయత, అనురాగాల మధ్య ఇంటింటికి తిరిగి అయిదేళ్లలో జరిగిన అభివృద్ధిని, అందిన సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం వసంతకుమారి మాట్లాడుతూ..జగనన్న పాలన పేదల జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు. పాఠశాలలు బాగుపడటంవల్ల ఇంగ్లిషు మీడియం చదువులు అందరికీ చేరువయ్యాయన్నారు. ఈనెల 13న జరిగే పోలింగ్ లో ఎమ్మెల్యే అభ్యర్థి నంబూరు శంకరరావుకు ఫ్యాన్ గుర్తుపై ఓటేసి విజయమందించాలని కోరారు. ఆమె వెంట మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఓట్ ఫ్రం హోం



యడ్లపాడు: మండలంలో గృహ ఓటింగ్‌కు ఎంపిక చేసిన దివ్యాంగులు, 85 ఏళ్ల పైబడిన వృద్ధులకు పోలింగ్ కార్యక్రమం మొదలైంది. పోలింగ్ ఆఫీసర్ కృష్ణానాయక్ ఆధ్వర్యంలో ఇళ్ల వద్దనే పోలింగ్ ప్రక్రియ నిర్వహించారు. పోలింగ్ కేంద్రంలో మాదిరిగా నిబంధనలు పాటించారు. యడ్లపాడులో ఎంపిక చేసిన 9 మంది గృహ ఓటింగ్ సద్వినియోగం చేసుకున్నారు. కార్యక్రమంలో ఏపీవో మోజేష్, ఓపీవోలు వై.నాగేంద్రబాబు, బుజ్జిబాయి, సూక్ష్మ పరిశీలకుడు వి.ఆనంద కుమార్‌బాబు, సెక్టార్ అధికారి సరిత, సూపర్‌విజన్ అధికారి నాగరత్నం, వీఆర్వో కోటేశ్వరరావు, బీఎల్‌వో ప్రసన్న పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం బాటిళ్లు తరలించే వ్యక్తి అరెస్టు

యడ్లపాడు: అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్లను అధికారులు పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని ఉన్నవ గ్రామ శివారు 918 మద్యం సీసాలను గోతంలో పెట్టుకుని ఆటోలో తరలిస్తుండగా యడ్లపాడు ఫ్లయింగ్ స్క్వాడ్ స్టాఫ్ ఇన్‌చార్జి తులసీదాస్ ఆధ్వర్యంలో పట్టుకుని యడ్లపాడు పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ శామ్యూల్ రాజీవ్‌కుమార్ ఆటో డ్రైవర్ పాలపర్తి వెంకటాద్రిను చిలకలూరిపేట కోర్టుకు హాజరుపరిచినట్లు తెలిపారు.

నమ్మకానికి జగన్.. నయవంచనకు బాబు బ్రాండ్ అంబాసిడర్లు



గుండ్లపల్లి లో ఎన్నికల ప్రచారసభలో ప్రజలకు అభివాదం చేస్తున్న నరసరావుపేట ఎంపీ అభ్యర్థి పి. అనిల్‌కుమార్‌యాదవ్, మంత్రి అంబటి రాంబాబు

నకరికల్లు: నిఖార్సైన నమ్మకానికి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ..నయవంచనకు చంద్రబాబు నాయుడు బ్రాండ్ అంబాసిడర్లు అని జలవనరుల శాఖమంత్రి , సత్తెనపల్లి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి రాంబాబు, ఎంపీ అభ్యర్థి పి.అనిల్ కుమార్‌యాదవ్ వ్యాఖ్యానించారు. మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి ఆధ్వర్యంలో గుండ్లపల్లి, చల్లగుండ్ల, చీమలమర్రి గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు, ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్‌యాదవ్ మాట్లాడుతూ నకరికల్లు మండలంలో గుండ్లపల్లి గ్రామం వైఎస్సార్‌సీపీకి అత్యధిక మెజారిటీనిచ్చే గ్రామమన్నారు. గతం కన్నా ఈసారి భారీ మెజారిటీని పెంచాలని గ్రామస్తులను కోరారు. ప్రజల నమ్మకం జగనన్న పైనేనని, గెలిచేది వైఎస్సార్‌సీపి అని అన్నారు. అన్నివర్గాలను లబ్ధి చేకూరుస్తున్న మేనిఫెస్టో వైఎస్సార్‌సీపి దన్నారు. అబద్దాలు, మాయమాటలతో కూడిన మేనిఫెస్టో చంద్రబాబుదని విమర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ మేచారపు అనురాధ, వైస్ ఎంపీపీలు మేడం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, దూదేకుల హుస్సేన్‌బిబాషా, సర్పంచ్‌లు జూపల్లి మోషె, అరవా ఆదిలక్ష్మీ నాగేశ్వరరావు, కొత్తపల్లి ప్రసాద్, యూత్ అధ్యక్షుడు గుత్తికొండ నన్నేసా, పాశం పాపిరెడ్డి, నకరికంటి కరిముల్లా, సొసైటి అధ్యక్షులు మేడికొండ మస్తాన్‌రెడ్డి, కావేటి రామారావు, వంగా రాజారెడ్డి, ఎంపీటీసి సభ్యులు తిరుమలశెట్టి సాంబయ్య, జక్కిరెడ్డి కోటిరెడ్డి, అంజిరెడ్డి, రేమిడిచర్ల కాశి, దాచేపల్లి సైదాబిఅబ్దుల్, దేవరశెట్టి శ్రీనివాసరావు, చిమటానాగాంజనేయులు, కొల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మరథం పట్టిన స్థానికులు

ఈమేరకు వారికి అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పూలజల్లులతో అభిమానం కురిపించారు. జై జగన్, జై అంబటి, జై అనిల్ అన్న అంటూ యువత నినాదాలతో హోరెత్తించారు. యువరైతులు ట్రాక్టర్లతో ప్రచారాన్ని అనుసరించడం ఆకర్షణగా నిలిచింది. ఆయాగ్రామాల్లోని దేవాలయాలు, చర్చిలలో ప్రత్యేక ప్రార్థనల్లో అంబటి, అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. గ్రామాలకు చేరుకోగానే మహిళలు దిష్టి తీసి స్వాగతం పలికారు.

పల్లె గుండెల నిండా .. వైఎస్సార్ సీపీ జెండా





అందుకూరులో ప్రచార రథంపై ప్రజలకు అభివాదం చేస్తోన్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, ప్రచారంలో పార్టీ జెండాలతో మహిళలు

- ఎమ్మెల్యే నంబూరు శంకరరావు
- అందుకూరులో జోరుగా ఎన్నికల ప్రచారం
- సంక్షేమ పాలనకు జన నీరాజనం

అందుకూరు(క్రోసూరు): సీఎం జగన్ పాలనలోనే పేదలకు మంచి జరిగిందని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. అందుకూరు గ్రామంలో గురువారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పొరపాటున చంద్రబాబుకు అధికారం అప్పగిస్తే ఇప్పుడున్న పథకాలు ఆగిపోతాయని, బాబు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే రకం కాదని అన్నారు. జగన్ పాలనలో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ సెంటరుల్ మీ ఊరికి తీసుకురావటం జరిగిందన్నారు. పాలన మీ ఊరికే వచ్చింది. ఈ తరహాలో మునుపెన్నడూ ఎవరైనా పాలన సాగించారా? అన్నారు.పాఠశాలలు, ఆస్పత్రులు, రోడ్లు బాగుపడ్డాయి. దళారీలతో పని లేకుండా నేరుగా లబ్ధిదారులకు పారదర్శక పద్ధతిలో పథకాలు అందుతున్నాయి. సీఎం జగనన్న మనందరికీ తక్కువేమీ చేయలేదని గుర్తుంచుకోవాలని అభ్యర్థించారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీగా అనిల్‌కుమార్ యాదవ్ ను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రచారం నిమిత్తం గ్రామానికి వచ్చిన నంబూరుకు స్థానిక మహిళలు, పార్టీ నాయకులు బ్రహ్మరథం పట్టారు.

కదం తొక్కిన బాలెమర్రు

బాలెమర్రు(క్రోసూరు): గత ఎన్నికల్లో ఏ పార్టీకి ఓటు వేసినా వివక్ష లేకుండా ప్రతి ఒక్కరికి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమాన్ని అందించడంతో పల్లె గుండెల నిండా వైఎస్సార్‌సీపీ జెండానే రెపరెపలాడుతోంది.. పారదర్శక సంక్షేమానికి జేజేలు పలుకుతోంది. ఊరు ఊరంతా కదిలి వచ్చినట్టు నంబూరు శంకరరావు ప్రచారంలో జననీరాజనం పలుకుతున్నారు. పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు బాలెమర్రులో ప్రచారం నిర్వహించగా అన్ని వర్గాల ప్రజలు భారీగా తరలివచ్చి స్వాగతం పలుకారు. మహిళలు ఎదురేగి హారతులిచ్చారు. పార్టీ జండాలు చేతబూని ప్రచార రథం వెంట అడుగులు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టో గేమ్ చేంజర్ గా మారిందని అభివర్ణించారు. కూటమి ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజలు విశ్వసించడం లేదన్నారు చంద్రబాబునాయుడు గత మోసపూరిత చరిత్రే ఇందుకు ప్రధాన కారణమన్నారు. 2014లో ఇచ్చిన ఏ హామీని అమలు చేయని చంద్రబాబు నాయుడు మళ్లీ అధికారం దక్కించుకోవాలని అలవికాని హామీలను ప్రకటిస్తున్నారని విమర్శించారు. విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచిన జగనన్నను గెలిపించాలని అభ్యర్థించారు ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకుడు.

బాలెమర్రు(క్రోసూరు): బాలమర్రు గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు సప్పిడి నరసింహారావు వైఎస్సార్‌సీపీ లో చేరారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో చేరగా ఆయనకు పార్టీ కండువాతో సాదరంగా ఆహ్వానించారు.

క్రోసూరులో భారీగా ర్యాలీ



క్రోసూరు: రాష్ట్రంలో అక్కచెల్లెమ్మలకు జగన్ అంటే ఓ నమ్మకం అని నంబూరు వసంతకుమారి అన్నారు. క్రోసూరులో భారీ ఎత్తున వైఎస్సార్‌సీపీ స్త్రీ శక్తి మహిళ ర్యాలీలో ఆమె ఎమ్మెల్సీ కల్పనారెడ్డి తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రభుత్వ హయాంలో బాగుపడ్డ పాఠశాలలు ఆడపిల్లల ఆత్మాభిమానాన్ని కాపాడుతున్నాయన్నారు. మరో మూడు రోజుల్లో ఎన్నికలు జరగనున్నందున అందరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా శంకరరావుని, ఎంపీగా అనిల్ కుమార్ యాదవ్ ని గెలిపించాలని వసంతకుమారి విజ్ఞప్తి చేశారు.